




క్షయ అంటే భయం వద్దు..!

- జిల్లాలో 588 కేసులు..
- నివారణకు ఆధునిక వైద్యం
- పౌష్టికాహారం పంపిణీకి దాతల చేయూత
- నేడు వరల్డ్ టీబీ డే..



కర్నూలు(హాస్పిటల్), మార్చి 23:

క్షయ ఓ అంటు వ్యాధి అయినప్పటికీ ప్రాణాలను కాపాడుకునే వైద్యం ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉంది. సకాలంలో వ్యాధిని గుర్తించగలిగి వైద్యుల సూచన మేరకు మందులు వాడితే పూర్తిగా నయమవుతుంది. ప్రభుత్వమే ఈ వ్యాధి నివారణకు మందులను సరఫరా చేస్తోంది. నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలో 588 మందికి పైగా వ్యాధిగ్రస్థులు ఉండగా.. అధికారిక లెక్కల ప్రకారం చాలా తక్కువ సంఖ్యలో చూపిస్తున్నారు. 1882 మార్చి 24 క్షయవ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియాను కనుగొన్నట్లు డా.రాబర్ట్ కాబ్ ప్రకటించారు. ఆ రోజును వరల్డ్ టీబీ డేగా జరుపుకుంటున్నారు.



ఈ ఏడాది థీమ్..!


ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ప్రధాన ఆరోగ్య సమస్యల్లో క్షయవ్యాధి ఒకటి. శరీరంలోని గోళ్లు, వెంట్రుకలకు తప్ప ఏ భాగానికైనా టీబీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం ప్రపంచంలో అత్యంత ప్రాణాంతకర వ్యాధిగా గుర్తించారు. డబ్ల్యూహెచ్‌వో ఈ ఏడాది యువ్ కేన్ యాండ్ టీబీ అన్న నినాదాన్ని ఇచ్చింది. 2025 నాటికి దేశంలో టీబీని అంతం చేయాలన్న నినాదాన్నిచ్చింది.

● క్షయ తగ్గుతోంది

1992లో సవరించిన జాతీయ క్షయ నివారణ పథకం కింద జిల్లాలో 9 టీబీ ట్రీట్‌మెంట్ యూనిట్లు ఉన్నాయి. ఓర్వకల్లు, కర్నూలు, వెల్దుర్తి, గోనెగండ్ల, ఎమ్మిగనూరు, ఆదోని అర్బన్, రూరల్ ఆలూరు, పత్తికొండ ప్రాంతాల్లో ఈ కేంద్రాలు ఉన్నాయి. ఇక కర్నూలు జీజీహెచ్ ఆదోని ఏరియా ఆసుపత్రుల్లో సీబీ నాట్ పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. 2022 సంవత్సరానికి 24 లక్షల జనాభాకు 41,501 మందికి క్షయపరీక్షలు చేయగా 2,700 మందికి వ్యాధి నిర్ధారణ అయింది. 2023లో 62,607 మందికి టెస్టులు చేయగా.. 2651 కేసులు వెలుగు చూశాయి. 2024 మార్చి 23 నాటికి 14,033 టెస్టులు చేయగా.. 588 మంది టీబీ కేసులు వచ్చాయి. టెస్టులతో పోల్చుకుంటే జిల్లాలో టీబీ తగ్గుతున్నట్లు స్పష్టమవుతోంది.

● పౌష్టికాహారానికి రూ.500:

జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్థులకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక విభాగం ఉంది. ఎండీఆర్ (మల్టీ డ్రగ్స్ రెసిస్టెంట్)తో వ్యాధిని నివారించేందుకు ఎంతో ఖర్చు చేస్తోంది. అయితే వాటి సమాచారం మాత్రం ప్రజలకు చేరడం లేదు. ముఖ్యంగా పల్లెల్లో కంటే పట్టణాల్లో క్షయ వ్యాధి తీవ్రత అధికంగా ఉంది. ఆదోని పట్టణం, కర్నూలు నగరంలో వ్యాధి ఎక్కువగా కనిపిస్తోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో క్షయ వ్యాధిని నిర్ధారించి జిల్లా క్షయ నియంత్రణ శాఖకు వివరాలు పంపిస్తే ఆయా ఆసుపత్రుల వైద్యుల ఖాతాలో రూ.1000 వేసే పథకాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. పౌష్టికాహారం కోసం వ్యాధిగ్రస్థులకు ప్రతి నెలా రూ.500, నిక్షయ పోషణ యోజన కింద ప్రభుత్వం ఇస్తోంది. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద పవర్‌గ్రిడ్ సంస్థ జిల్లాలో న్యూట్రిషన్ కిట్స్‌ను పంపిణీ చేస్తోంది.



బరువు, ఆకలి తగ్గడాన్ని టీబీగా గుర్తించాలి



బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, సాయంత్రం పూట జ్వరం రావడం, రాత్రిపూట చెమట పట్టడం, దగ్గు రెండు వారాలకు మించి ఉంటే టీబీ వ్యాధిగా నిర్ధారించుకుని చికిత్స చేయించుకోవాలి. 2024లో 588 మంది టీబీ కేసులు, 113 మొండి కేసులు ఉన్నాయి. వరల్డ్ టీబీ డే సందర్భంగా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓల్డ్ సీఎల్‌జీలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నాం. క్షయ వ్యాధిపై నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేస్తాం.

- డా.ఎల్.భాస్కర్, జిల్లా క్షయ నివారణ అధికారి, కర్నూలు

ప్రాథమిక దశలో గుర్తించాలి



క్షయ వ్యాధి ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే శరీరంలోని ముఖ్య అవయవాలపై ప్రభావం చూపుతుంది. హెచ్ఐవీ వ్యాధిగ్రస్థులలో 60 శాతం మంది క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఉంది. ఇది చర్మం నుంచి మెదడు వరకు శరీరంలో ఏ విభాగానికైనా వచ్చే అవకాశం ఉంది. శరీర బరువుల్లో ఉన్నట్టుండి 6 నుంచి 7 కేజీల బరువు తగ్గితే టీబీగా నిర్ధారించుకుని చికిత్స చేయించుకోవాలి. మందులు రెగ్యులర్‌గా వాడాలి.

- డా.కే.సువర్ణలక్ష్మి, ఫల్మనాలజిస్టు, కర్నూలు మెడికవర్ హాస్పిటల్

గనుల శాఖకు రూ. 4.3 కోట్లు

కర్నూలు(అర్బన్), మార్చి 23: సోలాపూర్- చెన్నై నూతన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కర్నూలు పరిసరాల్లో తవ్వలకు సంబంధించి వివిధ రకాల పన్నులు, రాయల్టీలకు మెయిల్ సంస్థ రూ.4.03,85,000 కోట్లు అందించింది. శనివారం గనుల శాఖ డిప్యూటి డైరెక్టర్ కార్యాలయంలో డిప్యూటి డైరెక్టర్ రాజశేఖర్, విజిలెన్స్ ఏడీ బైరాగి నాయుడులకు మహబూబ్‌నగర్ నేషనల్ హైవే పీడీతోపాటు నిర్మాణాలు చేపడుతున్న మెయిల్ సంస్థ ప్రతినిధులు చెక్కును అందజేశారు. ఈ మేరకు గనుల శాఖ నెల రోజులుగా రావాల్సిన బకాయిల కోసం చేసిన కసరత్తుతో చేయడం వల్ల బకాయిలు రికవరీ చేయించగలిగామని అధికారులు తెలిపారు.

● స్టీల్ ఫ్యాక్టరీలో తనిఖీలు

కల్లూరు మండలం లక్ష్మీపురం రాయలసీమ ఫెరో స్టీల్ ప్లాంట్‌ను గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ పరిశీలించారు. శనివారం ఉదయం విజిలెన్స్ ఏడీ బైరాగి నాయుడుతో కలిసి ఫ్యాక్టరీకి అవసరమైన ముడిసరుకులు ఎక్కడి నుంచి తెస్తున్నారనే దానిపై ఆరా తీశారు. వాటికి ఉన్న రాయల్టీ పర్మిట్లపై ఆరా తీశారు. ఈ తనిఖీల్లో టెక్నికల్ అసిస్టెంట్ దిలీప్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రంగస్థల కళాకారుడి కన్నుమూత



సర్విశెట్టి శ్రీనివాసులు (ఫైల్)

కర్నూలు(కల్చరల్), మార్చి 23: కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత జడ్పీ సీఈఓ సర్విశెట్టి శ్రీనివాసులు (79) శనివారం ఉదయం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోగల తన స్వగృహంలో కన్నుమూశారు. శ్రీనివాసులు కర్నూలు జడ్పీలో అకౌంట్స్ అధికారిగా పని చేశారు. పదోన్నతిపై అనంతపురం జడ్పీ సీఈఓగా విధులు నిర్వహిస్తూ అక్కడే పదవీ విరమణ చేశారు. కళారంగంతో ఎంతో అనుబంధం ఉన్న ఆయన తీరిక సమయాల్లో పౌరాణిక పద్య నాటకాలు వేశారు. హార్మోనిస్టుగానూ అనేక మంది కళాకారులను రంగస్థలానికి ఆయన పరిచయం చేశారు. ఆయన మృతి పట్ల జిల్లాకు చెందిన పలువురు సీనియర్ కళాకారులు తమ సంతాపం వ్యక్తం చేశారు. సర్విశెట్టి శ్రీనివాసులు సంస్మరణ సభ నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేసినట్లు కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తెలిపారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

బనగానపల్లె, మార్చి 23: బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న షాషావలి (55) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షకు ఎగ్జామినర్‌గా విధులు నిర్వహిస్తుండగా ఛాతిలో నొప్పి వస్తోందంటూ కుప్ప కూలాడు. కొద్దిసేపటికి తేరుకున్న పాషావలి ఉన్నతాధికారుల అనుమతితో బనగానపల్లెలో గౌండా వీధిలో ఉన్న తన ఇంటికి వెళ్లాడు. అక్కడి నుంచి పాషావలిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో గుండె పోటు అధికమై మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఉపాధ్యాయుడు పాషావలి మృతదేహాన్ని ఎంఈవో స్వరూప, పలువురు ఉపాధ్యాయులు సందర్శించి నివాళులర్పించారు.

ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్ల ప్రక్రియ

కర్నూలు(లీగల్), మార్చి 23: కర్నూలు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. అధ్యక్ష స్థానానికి బి.చంద్రుడు, బి.కృష్ణమూర్తిలు నామినేషన్ల పత్రాలు దాఖలు చేశారు. ఉపాధ్యక్ష పదవికి ఎం.నిత్యజీవరాజు, ప్రధాన కార్యదర్శి పదవికి బీఎస్ రవికాంత్ ప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు, వి.క్రిష్ణమూర్తిలు నామినేషన్లు దాఖలు చేశారు. సంయుక్త కార్యదర్శి పదవికి డి.విక్రమ్ సింగ్, కోశాధికారికి ఎం.మహబూబ్ బాషా, మానే గౌతమ్, గ్రంథాలయ కార్యదర్శి పదవికి ఎస్.రామనాథ్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి పదవికి బంగి సుధీర్, మహిళా ప్రతినిధి స్థానానికి జి.సుమనారాణి నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. అదే రోజు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు సి.ప్రభాకర్ రెడ్డి, మద్దెల శ్రీనివాసరెడ్డి, ఎం.ఆంజనేయులు, ఎస్‌ఏ ఇందుమతిలు తెలిపారు. ఈ నెల 28 ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరిగి.. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను ప్రకటిస్తారని తెలిపారు.

పీవో, ఏపీవోలకు శిక్షణా తరగతులు

కర్నూలు(కలెక్టరేట్), మార్చి 23: కర్నూలు పార్లమెంటు పరిధిలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి పీవో, ఏపీవోలకు ఈ నెల 30, ఏప్రిల్ 1న రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు జరగనున్నాయి. కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న ఎంఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన వెల్లడించారు. శనివారం పీవో, ఏపీవోలుగా నియమితులైన వారికి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. శిక్షణా తరగతులకు కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. శిక్షణా తరగతులకు హాజరు కానీ వారికి ఎన్నికల నిబంధనలను అనుసరించి క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 30వ తేదీన మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అదే రోజు మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాల వారీగా శిక్షణ ఉంటుంది. ఏప్రిల్ ఒకటో తేదీన ఉదయం కోడుమూరు, ఆదోని, అదే రోజు మధ్యాహ్నం నుంచి కర్నూలు, పాణ్యం నియోజకవర్గాల వారీగా శిక్షణా తరగతులు ఉంటాయి.

అవుకులో వైసీపీకి ఝలక్

- టీడీపీలో చేరిన చల్లా సోదరుడు
- చంద్రబాబు, బీసీ సమక్షంలో చేరిక

బనగానపల్లె, మార్చి 23: అవుకు మండలంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే, దివంగత చల్లా రామకృష్ణారెడ్డి సొంత సోదరుడు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, ఆయన బావమరిది కాశీపురం మోట్ల రామిరెడ్డిలు శనివారం బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ జనార్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చల్లా విజయభాస్కర్‌రెడ్డి మొదటి నుంచి అన్న వెంటే నడిచారు. ఆయన మరణించిన తర్వాత ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి వెంట ఉన్నారు. భగీరథరెడ్డి మృతి చెందిన తర్వాత ప్రస్తుతం అవుకులో చల్లా మరో కుమారుడు చల్లా విఘ్నేశ్వరరెడ్డి వెంట ఉన్నారు. అయితే వైసీపీ విధానాలు నచ్చక టీడీపీలో చేరారు.



చంద్రబాబు, బీసీ సమక్షంలో టీడీపీలో చేరిన చల్లా రామకృష్ణారెడ్డి సోదరుడు చల్లా విజయభాస్కర్‌రెడ్డి

చల్లా విజయభాస్కర్‌రెడ్డి, కాశీపురం మోట్ల రామిరెడ్డిలు స్వయానా బావా బావమరుదులు. చల్లా విజయభాస్కర్‌రెడ్డి గతంలో అవుకు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అవుకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. చల్లా విజయభాస్కర్‌రెడ్డి టీడీపీలో చేరడంతో టీడీపీకి బలం పెరిగినట్లైందని చెప్పవచ్చు. మోట్ల రామిరెడ్డి సతీమణి మోట్ల లావణ్య అవుకు మండలం కాశీపురం సర్పంచ్‌గా ఉన్నారు.

వైజాగ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన వైసీపీ

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీ నాయుడు

కర్నూలు(అర్బన్), మార్చి 23: జగన్‌రెడ్డి విశాఖను రాజధానిగా మారుస్తానని.. డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో డ్రగ్స్ రవాణాలో ఏపీ నెంబర్ వన్ స్థానానికి చేరిందన్నారు. విశాఖలో డ్రగ్ కంటైనర్ పట్టుబడిన ఘటనలో కూనం పూర్ణ చంద్రరావు పాత్ర ఉందని, ఇతనికి, విజయసాయిరెడ్డికి సత్సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. సీబీఐ అధికారులకు ఏపీ ఉన్నతాధికారులు ఎందుకు ఆటంకం కల్పించారో తెలపాలని ప్రశ్నించారు. కంటెయినర్‌లో మార్ఫిన్, కొకెన్, హెరాయిన్, యాంఫటేమిన్, మెస్కిలన్, వంటి భయంకరమైన మత్తు పదార్థాలు ఉన్నాయని సీబీఐ తన నివేదికలో పేర్కొందన్నారు. గతంలో విజయవాడలో ఆశి ట్రేడర్స్ పేరుతో ముద్రా పోర్టులో రూ. 21 వేల కోట్ల విలువైన హెరాయిన్ దిగుమతిలో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ కీలకంగా వ్యవహరించారని తెలిపారు. బ్రెజిల్ నుంచి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్‌రెడ్డి తన అధికారులను పంపారా అని అనుమానం వ్యక్తం చేశారు. డ్రగ్స్ సీజ్ చేయడానికి వెళ్లిన సమయంలో స్థానిక పోలీసులు తీవ్రంగా ప్రతిఘటించారని సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారని తెలిపారు. తాడేపల్లి ప్రమేయం లేకుండా సీబీఐ అధికారులను పోలీసులు అడ్డుకోలేరని, 16వ తేదీన కంటైనర్ వస్తే 20వ తేదీ వరకు సీబీఐ అధికారుల్ని నిలువరించారని తెలిపారు. విశాఖ కేంద్రంగా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారాన్ని విస్తరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

ఇష్టకామేశ్వరి అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు

- చెంచు గిరిజనుల ఆదాయంలో అటవీశాఖ కోతలు
- గేటుకు తాళం వేసి చెంచుల నిరసన
- దర్శనం కల్పించాలని భక్తుల ధర్నా



రోడ్డుపై బైటాయించి ఆందోళన చేస్తున్న భక్తులు

శ్రీశైలం, మార్చి 23: శ్రీశైలం శిఖరేశ్వరం అటవీ చెక్‌పోస్ట్ వద్ద శనివారం ఇష్టకామేశ్వరీ అమ్మవారి భక్తులు రోడ్డుపై బైఠాయించి అమ్మవారి దర్శనం కల్పించాలంటూ ఆందోళన చేశారు. దీంతో కిలోమీటర్లమేర రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ నెలకొంది. శ్రీశైలశిఖరేశ్వం సమీప అటవీ ప్రాంతంలో నెలకొని ఉన్న ఇష్టకామేశ్వరీ అమ్మవారి ఆలయానికి అటవీశాఖ తరపున చెంచుగిరిజనులు, స్థానికులు వాహనాలను అద్దెకు ఏర్పాటుచేసి భక్తుల నుంచి అటవీశాఖ అధికారులు వసూలు చేసే టిక్కెట్టు ధరలో యాభై శాతం డబ్బును వాహనాల నిర్వాహకులకు చెల్లిస్తారు. అయితే మూడు నెలల నుంచి వాహనాల నిర్వాహకుల నుంచి అటవీశాఖ అధికారుల దాదాపు 10 శాతానికి పైగా కోతపెట్టి చెల్లిస్తున్నారని, భక్తుల కోసం ఎంతో కష్టపడి సొంత వాహనాలు నడుపుతుంటే తమకు చెల్లించే సొమ్ములో కొత విధించడంతో చెంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టకామేశ్వరీ ఆలయానికి వెళ్లే గేటుకు తాళాలు వేసి నిరసన తెలిపారు. విషయంపై అటవీశాఖ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చెంచులకు న్యాయం చేస్తామని, టికెట్ రుసుంలో 50 శాతం చెల్లిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో చెంచులు శాంతించారు. ఇదిలా ఉంటే ఇష్టకామేశ్వరీ అమ్మవారి ఆలయ దర్శనానికి అటవీశాఖ అధికారులు రూ.వెయ్యి చొప్పున ఒక్కో జీపునకు ఎనిమిది టిక్కెట్లు విక్రయిస్తున్నారు. ఇలా రోజుకు 15 జీపులకు అనుమతి ఉంటుంది. అయితే దర్శనం టికెట్లను దర్శనానికి ముందురోజు ఉదయం ఎనిమిది గంటల సమయంలో భక్తులు పొందాల్సి ఉంటుంది. ఇలా అయితే దర్శనం రోజుతో పాటు టికెట్టు కోసం ముందు రెండు రోజులతో కలిపి మొత్తం మూడు రోజులు కావడంతో ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏరోజుకు ఆరోజే దర్శనం టికెట్లను కల్పించాలని భక్తుల నుంచి డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

డోన్, మార్చి 23: సార్వత్రిక ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, రీపోలింగ్ మాట వినపడకూడదని కలెక్టర్ డా.కే శ్రీనివాసులు అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని షాదిఖానాలో సెక్టోరల్ ఆఫీసర్స్, వీడియో వీవింగ్ టీమ్‌లు, వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్‌లకు సాధారణ ఎన్నికలపై శిక్షణ. అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటుకు పోటీ చేసే అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థి రూ.40 లక్షల వరకుకు ఖర్చు పెట్టుకోవచ్చన్నారు. డబ్బు, మద్యం పంపిణీని కట్టడి చేసేలా ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు సక్రమంగా పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చూడాలన్నారు. ఏ మాత్రం అలసత్వం వహించినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో డోన్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డోన్ తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, డోన్ మున్సిపల్ కమిషనర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు 998 మంది గైర్హాజర్

కర్నూలు(ఎడ్యుకేషన్), మార్చి 23: జిల్లాలో శనివారం జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ తెలిపారు. మొత్తం విద్యార్థులు 34,929 మంది నమోదు చేసుకున్నారు. ఇందులో 33,931 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 998 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. జిల్లా పరిశీలకుల అధికారి గీత (డీఎల్‌వో) 5 పరీక్ష కేంద్రాలను, జిల్లా విద్యాశాఖ అధికారి 1 పరీక్ష కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 7, సిట్టింగ్ స్క్వాడ్‌లు 44 పరీక్ష కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. ఎటువంటి మాల్ ప్రాక్టీసు కేసు నమోదు కాలేదని డీఈవో తెలిపారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న జిల్లా నోడల్ అధికారి పీవీ రమణ

కర్నూలు(ఎడ్యుకేషన్), మార్చి 23: స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా నోడల్ అధికారి పీవీ రమణ ఓటర్లకు సూచించారు. కర్నూలు ఐఐఐటీడీఎం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నూతనపల్లి, పసుపుల, సూదిరెడ్డిపల్లి గ్రామాల్లో ఓటర్లకు విద్యార్థులు అవగాహన కల్పించారు. నోడల్ అధికారి రమణ మాట్లాడుతూ ఓటర్లు డబ్బులు తీసుకుని ఓటు వేస్తే.. మీ భవిష్యత్తును అమ్ముకున్నట్టేనని అన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ నోయల్, శివప్రసాద్, చంద్రశేఖర్ శాస్త్రి, నరేష్ బాబు, యశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్నూలు(న్యూసిటీ): ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కర్నూలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవతేజ సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో శనివారం స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారపేట చెట్టుకింద బడి నుంచి మారెమ్మ ఆలయం వరకు ఓటు హక్కు వినియోగంపై ఆర్పీ, సీఓలు, పొదుపు మహిళలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటు హక్కు వినియోగంపై అందరితో ఆర్వో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మోహన్‌కుమార్, అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, టౌన్‌మిషన్ కోఆర్డినేటర్ విజయభారతి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సి.బెళగల్, మార్చి 23: మండలంలోని పోలకల్లు, ఇనగండ్ల, కొత్తకోట, శింగవరం, ఈర్లదిన్నె తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను కోడుమూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఎం.శేషి రెడ్డి శనివారం పరిశీలించారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారులు ఆదాం బాషా, మౌనిక, సూర్యనారాయణ, సందీప్, తహసీల్దార్ అనుపమ, ఎస్ఐ తిమ్మారెడ్డి, పోలీసులు ఉన్నారు.

టీడీపీ శ్రేణుల సంబరాలు

ఓర్వకల్లు, మార్చి 23: కర్నూలు టీడీపీ ఎంపీ అభ్యర్థి కురువ సంఘానికి చెందిన బస్తిపాటి నాగరాజుకు పార్టీ అధిష్టానం కేటాయించడంతో శనివారం మండలంలోని హుశేనాపురం గ్రామంలో కురువ సంఘం నాయకులు, టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. కాల్వబుగ్గ మాజీ చైర్మన్లు సుధాకర్, చంద్రగోపాల్, టీడీపీ తెలుగు యువత మండలాధ్యక్షులు రాము, నాయకులు రామ గోవిందు, పొట్టి తిరుపతి, వేణు, గొల్ల నాగరాజు, అల్లాబాబు, జయన్న, నాగరాజు, మధు పాల్గొన్నారు.

రేపటి నుంచి లేపాక్షిలో 'థీమాటిక్ ఎగ్జిబిషన్'

కర్నూలు(కల్చరల్), మార్చి 23: స్థానిక పెద్ద పోస్టాఫీసు ఎదుట ఉన్న లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియంలో 'థీమాటిక్ ఎగ్జిబిషన్'ను సోమవారం నుంచి ఈనెల 29 వరకు నిర్వహిస్తున్నట్లు మేనేజర్ బి. తిమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హస్తకళాకారులు తాము ఉత్పత్తి చేసిన వస్తు ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునేలా ఈ ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశామని, ఈ ప్రదర్శనల్లో కొండపల్లి బొమ్మలు, ఏటి కొప్పాక బొమ్మలు, దుర్గిస్టోన్ కార్వింగ్స్, వొన్నిపెంట బ్రాస్ ఐటమ్స్, టెర్రాకోట పాట్‌లు తదితర హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని ఆయన చెప్పారు. లేపాక్షి ఎంపోరియంలో లభించే వివిధ రకాల వస్తు, వస్త్ర ఉత్పత్తుల్లో ఎంపిక చేసిన వాటిపై పది నుంచి నలభై శాతం ప్రత్యేక తగ్గింపు ధరలు ఉంటాయని ఆయన తెలిపారు.

సెలవు రోజుల్లోనూ పన్నులు చెల్లించవచ్చు

కర్నూలు(కల్చరల్), మార్చి 23: నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఆస్తి పన్ను, నీటి పన్నుల వసూలు కౌంటర్లు సెలవు రోజులైన ఆదివారం, హోలీ పర్వదినం రోజున కూడా పనిచేస్తాయని మేనేజర్ చిన్న రాముడు, రెవెన్యూ అధికారి జునీద్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆస్తిపన్ను బకాయిలను ఈనెల 31 లోగా వన్‌టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీ ఎస్)లో చెల్లించే వారికి వడ్డీ మాఫీ కల్పిస్తూ ఇప్పటికే రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

'మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలి'

కర్నూలు(అర్బన్), మార్చి 23: రాష్ట్రంలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలని జిల్లా కాంగ్రెస్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ హామీలు ఇచ్చి అమలులో చేతులెత్తేసిందన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి బీ రామాంజనేయులు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బీ.బతుకన్న, కె.సత్యనారాయణగుప్త, లాజరస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్.ప్రమీల, సేవాదల్ జిల్లా అధ్యక్షురాలు వెంకట సుజాత పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

సి.బెళగల్, మార్చి 23: మండలంలోని ఇనగండ్ల, పోలకల్లు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను ఎంపీడీవో శకుంతల శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనాన్ని అందించాలని వంట ఏజెన్సీలకు సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఎంలకు ఆదేశించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

సి.బెళగల్, మార్చి 23: పోలకల్లులో జరగనున్న చెన్న సోమేశ్వర జాతరలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో శకుంతల సర్పంచ్‌ను ఆదేశించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, గ్రామ పెద్దలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ జాతర సందర్భంగా గ్రామంలో వీధి దీపాలు లేనిచోట వేయాలన్నారు. కోడుమూరు సీఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.

ఘనంగా రేణుకాచార్య జయంత్యుత్సవాలు

కర్నూలు(న్యూసిటీ), మార్చి 23: నగరంలో ఆదిజగద్గురు రేణుకాచార్య జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా పరిషత్ ఓంకారేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కర్నూలు జిల్లా జంగమ సంక్షేమ సంఘం, జంగమ మహేశ్వర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రేణుకాచార్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది కుటుంబసభ్యులతో కలిసి మెలసి ఉత్సవాలను నిర్వహించుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ బసవ రాజు, నగర అధ్యక్షుడు ఆర్.మల్లేశ్వరయ్య, కార్యదర్శి జే.చంద్రశేఖరయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి వీరశంకర్, మంజునాథ్, రుద్రయ్య పాల్గొన్నారు.

పాణ్యంలో వైసీపీకి షాక్

» గౌరు వెంకటరెడ్డి సమక్షంలో
120 కుటుంబాలు టీడీపీలో చేరిక

కల్లూరు, మార్చి 23: పాణ్యం నియోజకవర్గంలో వైసీపీకి షాక్ తగిలింది. శనివారం పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్‌గౌడ్, జిల్లా కోశాధికారి పీయూ మాదన్న ఆధ్వర్యంలో నవీన్, బాలుతోపాటు వంద కుటుంబాలు నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. గౌరు టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రవి, ఆర్కేనాయుడు, తులసి, దుర్గ, కృష్ణంరాజు, ఖాసీం, మహేష్, శ్రీను ఉన్నారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పురుగు పురుషోత్తంరెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ప్రభాకర్‌యాదవ్, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, ఎన్వీ.రామకృష్ణ, కాసాని మహేష్‌గౌడ్, కె.ధనుంజయ, ఈవీ రమణ పాల్గొన్నారు.

● కల్లూరు అర్బన్ 32వ వార్డు ముజాఫర్‌నగర్‌కు చెందిన అనీల్, చాంద్ తోపాటు 20 కుటుంబాలు నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. శనివారం గౌరు టీడీపీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి టైలర్ నాగరాజు, ఖాజా బందేనవాజ్, రవిప్రకాష్‌రెడ్డి, శేఖర్ చౌదరి పాల్గొన్నారు.


గౌరు వెంకటరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

టీడీపీలోకి వైసీపీ నాయకులు


విష్ణు సమక్షంలో టీడీపీలో చేరిన సి.బెళగల్ వైసీపీ నాయకులు

కర్నూలు(రూరల్), మార్చి 23: సి.బెళగల్ మండల కేంద్రానికి చెందిన వైసీపీ నాయకులు శనివారం టీడీపీలో చేరారు. పోలకల్‌కు చెందిన టీడీపీ నాయకుడు బోయ సోముడు, గొల్ల రాఘవేంద్ర ఆధ్వర్యంలో వైసీపీ యూత్ లీడర్ బోయ గోవిందు, సురేష్, ఈశ్వర్‌తోపాటు మరో 40 వైసీపీ కుటుంబాలు కలిసి కర్నూలులో టీడీపీ సీనియర్ నాయకుడు ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఆయన టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కోడుమూరు టీడీపీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరి గెలుపునకు కృషి చేయాలన్నారు. టీడీపీలో చేరిన వారిలో రవి, సురేష్, రాజు, ముని, నల్లారెడ్డి, హనుమంతు, వెంకటేష్, నర్శింహులు, స్వామి, రాము, నాయుడు, తజప్ప, సంజయ్, రాఘ వేంద్ర, గణేష్ ఉన్నారు.

జగన్‌ను చిత్తుగా ఓడించండి: సోమిశెట్టి

కర్నూలు(అర్బన్), మార్చి 23: రానున్న ఎన్నికల్లో జగన్‌ను చిత్తుగా ఓడించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సంపదను దోచుకున్న జగన్ చివరికి ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చాడని ధ్వజమెత్తారు. రాష్ట్రాభివృద్ధి జరగాలన్నా, కొత్త పరిశ్రమలు రావాలన్నా చంద్రబాబుకే పట్టం కట్టాలన్నారు. వైసీపీలో పోటీ చేసేందుకు నాయకులు లేనందున వైఎస్ జగన్ తన పార్టీ అభ్యర్థులను ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి మార్పులు చేర్పులు చేస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి గెలుపు ఖాయమని అన్నారు.

ప్రచారాలకు అనుమతి తీసుకోవాలి: కలెక్టర్

కర్నూలు(కలెక్టరేట్), మార్చి 23: రాజకీయ పార్టీలు ప్రచారాలకు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ జి.సృజన అన్నారు. శనివారం ఎన్నికల అంశాలపై ఆర్వోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు అనుమతి లేకుండా ప్రచారాలు నిర్వహించరాదని, ఒకవేళ ఎవరైనా ప్రచారం నిర్వహించినట్లయితే చర్యలు తీసుకుంటామని అన్నారు. రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇచ్చిన నాటి వివరాల గురించి ఎంసీసీ, ఫ్లయింగ్ స్క్వాడ్, ఎంపీడీవోలకు పంపించాలని, తద్వారా అనుమతి దేనికి ఉందో లేదో వారికి తెలుస్తుందన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలును ఎక్కడైనా ఉల్లంఘించినట్లయితే సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చునే విషయం గురించి ప్రచారం నిర్వహించాలని ఆర్వోలను ఆదేశించారు. ఈ నెల 30, ఏప్రిల్ 1న పీవో, ఏపీవోలకు 4 సెషన్స్‌లో ఎంఆర్‌సీ కన్వెన్షన్ హాలులో శిక్షణా తరగతులు నిర్వహిస్తామని, ప్రతి సెషన్‌లో 1200 మందికి శిక్షణ ఇస్తామని అన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో పాణ్యం ఆర్వో, జేసీ నారపురెడ్డి మౌర్య, కర్నూలు ఆర్వో, నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ, ఆదోని ఆర్వో, సబ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, కోడుమూరు ఆర్వో కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, పత్తికొండ ఆర్వో, ఆర్డీవో రామలక్ష్మి, ఎమ్మిగనూరు ఆర్వో చిరంజీవి, మంత్రాలయం ఆర్వో మురళి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

సింహ వాహనంపై లక్ష్మీ మాధవుడు


లక్ష్మీ మాధవస్వామికి పూజలు చేస్తున్న అర్చకులు

కోడుమూరు(రూరల్), మార్చి 23: మండలంలోని గోరంట్ల లక్ష్మీమాధవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి లక్ష్మీమాధవులు సింహ వాహనంపై ఊరేగారు. వేడుకకు ముందు అర్చకులు ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కల్యాణానికి దేవతలకు ఆహ్వానం పలుకుతూ, కల్యాణ పత్రికను ధ్వజారోహణం గావించారు. అనంతరం భేరి పూజ చేపట్టారు. రాత్రి సింహ వాహనంపై ఉత్సవమూర్తులను కొలువు ఉంచి మేళతాళాల మధ్య ఎదురు మండపం వరకు ఊరేగించి తిరిగి ఆలయానికి చేర్చారు. కార్యక్రమంలో అర్చకులు పురుషోత్తమాచారి, హరి, రాజేష్, రమణయ్య, వెంకటరమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మెడికవర్‌లో 20 వేల గుండె చికిత్సలు


వివరాలను వెల్లడిస్తున్న కార్డియాలజీ సిటీ సర్జరీ వైద్యులు

కర్నూలు(హాస్పిటల్), మార్చి 23: కర్నూలు మెడికవర్ హాస్పిటల్‌లో 20వేలకు పైగా గుండె చికిత్సలు విజయవంతంగా పూర్తి చేసినట్లు హాస్పిటల్ క్లస్టర్ హెడ్ వై.మహేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం హాస్పిటల్‌లో కార్డియాలజితో సిటీ సర్జరీలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. నగరంలో అత్యాధునిక వైద్యసేవలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని, కార్డియాలజి, సిటీ సర్జరీ వైద్యుల సేవలను ఆయన కొనియాడారు. గుండెజబ్బులతో బాధపడే ఎంతో మందికి మెడికవర్ హాస్పిటల్ ఎంతో స్వాంతన ఇచ్చిందన్నారు. కార్డియాలజిస్టులు చైతన్య కుమార్, తేజోనందన్, ప్రవీణ్‌కుమార్, సిటీ సర్జన్లు నిశిత అశోక్, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డి క్షమాపణ చెప్పాలి

కర్నూలు(అర్బన్), మార్చి 23: చంద్రబాబు నాయుడుని రాజకీయ వికలాంగుడు అని సంబోధించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.యల్లప్ప డిమాండ్ చేశారు. శనివారం కర్నూలు నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరిందన్నారు. ఆయన బాటలోనే మంత్రులు కూడా మతి భ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ చేపట్టే బస్సుయాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై 2016 చట్టం 92 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.జేమ్స్, ప్రతిభావంతుల విభాగం జిల్లా అధ్యక్షుడు కొమ్మరి మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి మక్బూల్‌బాషా, మహిళా అధ్యక్షురాలు మద్దమ్మ పాల్గొన్నారు.

కాంపాక్ట్ వాహనం డ్రైవర్ తొలగింపు

కర్నూలు(కల్చరల్), మార్చి 23: ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన కాంపాక్ట్ (చెత్త సేకరణ) వాహనం డ్రైవర్‌గా పని చేస్తున్న జి. రాజేష్‌ను విధుల నుంచి తొలగిస్తూ శనివారం కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగర పాలక కమిషనర్ భార్గవ్ తేజ ఉత్తర్వులు జారీ చేశారు. కర్నూలు నగర పాలక సంస్థలోని 14వ శానిటరీ డివిజన్ పరిధిలో ఆప్కాస్ ద్వారా నియమితుడై కాంపాక్ట్ డ్రైవర్‌గా పని చేస్తున్న రాజేష్ శుక్రవారం రోజు సాయిబాబా సంజీవనగర్‌లో ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఫిర్యాదు వచ్చింది. అతనిపై విచారణ నిర్వహించి రుజువు కావడంతో విధుల నుంచి తొలగించినట్లు ఆయన తెలిపారు.

పోలీసుల కవాతు

కర్నూలు, మార్చి 23: కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని ఆయా ప్రాంతాల్లో సాయుధ బలగాలతో పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు ఓటును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలన్నారు.

జర్నలిస్టుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

కర్నూలు(కల్చరల్), మార్చి 23: జర్నలిస్టుల సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేర్చాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు గోరంట్ల కొండప్ప, కే నాగరాజు, సీనియర్ జర్నలిస్టు చంద్రశేఖర్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈఎన్ రాజు, శ్రీనివాసగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుంకన్న డిమాండ్ చేశారు. శనివారం ప్రముఖ జర్నలిస్టు, స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ షహీద్, భగత్‌సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోరికల దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు, మీడియా సంస్థలపై రోజు రోజుకూ దాడులు పెరిగిపోతున్నాయని, రక్షణకు జాతీయ స్థాయిలో రక్షణ చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్‌కు మార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు స్నేహల్, కార్యదర్శి కిరణ్, సీనియర్ రిపోర్టర్లు శ్రీనాథ్‌రెడ్డి, మగ్బుల్, హుస్సేన్, రఘు, సురేష్, రాజు, ఆసిఫ్, సుధాకర్, ఫొటో, వీడియో గ్రాఫర్లు మధు, రామ్మోహన్, రమేష్, సురేష్, శేఖర్, గంగాధర్ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఏపీయూడబ్ల్యూజే, ఐజేయూ నాయకులు

కర్ణాటక మద్యం పట్టివేత

కోడుమూరు(రూరల్), మార్చి 23: కోడుమూరు సెబ్ పోలీసులు కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నారు. సెబ్ సీఐ రామాంజనేయులు తెలిపిన వివరాల మేరకు.. స్టేషన్ పరిధిలోని రంగాపురం-ఇనగండ్ల దారిలో శనివారం రజాక్ అనే వ్యక్తి బైక్‌పై తరలిస్తున్న 4 బాక్సుల మద్యం పట్టుకున్నామని, వాటిల్లో మొత్తం 384 కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించామని అన్నారు. అలాగే నాగలాపురం వద్ద పురుషోత్తం అనే వ్యక్తి నుంచి 15 లీటర్ల నాటుసారా సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేశామన్నారు. సెబ్ ఎస్ఐ అలీబేగ్, సిబ్బంది హనుమంతు, శంకర్‌నాయక్, వీరుపాక్షిరెడ్డి, వెంకటేష్‌నాయక్, అన్సార్ బాషా పాల్గొన్నారు.

నేడు క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

కర్నూలు(హాస్పిటల్), మార్చి 23: వరల్డ్ టీబీ డేను పురస్కరించుకుని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ఓల్డ్ లెక్చర్ గ్యాలరీలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా టీబీ ఆఫీసర్ ఎల్.భాస్కర్ తెలిపారు. శని వారం ఆయన జిల్లా క్షయ నివారణ కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ జి.మల్లికా ర్జున రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 2.5 లక్షల జనాభాకు ఒక టీబీ యూనిట్ ఏర్పాటు చేశామని, క్షయ వ్యాధి అంటు వ్యాధని, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

గూడూరు, మార్చి 23: రానున్న ఎన్నికల్లో ఎవ్వరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు తప్పవని కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. శనివారం కె నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పర్ల గ్రామంలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో కర్నూలు రూరల్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్ఐ ఏపీ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతగా నిర్వహించేందుకు అందరూ సహకరిం చాలన్నారు.

ఓల్డ్‌టౌన్‌లో నేడు విద్యుత్ కోత

కల్లూరు, మార్చి 23: విద్యుత్ మరమ్మతు పనుల్లో భాగంగా ఓల్డ్‌టౌన్ సెక్షన్‌లో విద్యుత్ కోత విధిస్తున్నట్లు ఏడీఈ రాజేంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. పాతనగరంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్, గీతామందిర్ ఏరియా, దండెగేరి, ఉస్మానియా కాలేజి ఏరి యాల్లో విద్యుత్ కోత ఉంటుందని, ప్రజలు గమనించి సిబ్బందికి సహకరిం చాలని కోరారు.

● 24, 25 తేదీల్లోనూ కరెంట్ బిల్లుల కేంద్రాలు పనిచేస్తాయి: ఆదివారం, సోమవారం(హోలీ) సెలవు దినాల్లోనూ విద్యుత్ బిల్లు చెల్లింపు కేంద్రాలు పనిచేస్తాయని కర్నూలు ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఎం.ఉమాపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ బిల్లుల చెల్లింపు కేంద్రాలు పనిచేస్తాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'శిలాఫలకాలపై పేర్లు, ఫొటోలపై చర్యలు అవసరం లేదు'

కర్నూలు(కల్చరల్), మార్చి 23: శిలాఫలకాలపై పేర్లు, ఫొటోలపై చర్యలు అవసరం లేదని ఎన్నికల ప్రవర్తన నియమావళి జిల్లా నోడల్ అధికారి, జడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలపై ముద్రించిన ప్రజాప్రతినిధుల ఫొటోలు, పేర్లు, చేపట్టిన పని, అంచనాల గురించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రవర్తనా నియమావళి అమలుకు ఏర్పాటు చేసిన బృందాలు ఎలాంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

ఉద్యోగాలకు 'అశోకా' విద్యార్థినుల ఎంపిక


ఉద్యోగాలకు ఎంపికైన అశోకా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు

కర్నూలు(ఎడ్యుకేషన్), మార్చి 23: స్థానిక దూపాడు అశోకా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించి ప్రాంగణ నియామకాల్లో రూ.4.25 లక్షల వార్షిక ప్యాకేజీతో విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాప్జెమిన్స్ సాఫ్ట్‌వేర్ జాబ్స్ నియామకాల్లో బీటెక్ ఫైనలియర్, ఎంసీఏ విద్యార్థినులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయత్రీ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వాసుబాబు మాట్లాడుతూ బీటెక్ ఫైనలి యర్, ఎంసీఏ విద్యార్థినులు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ కాప్జెమిన్స్ ఐటీ కంపె నీలో 25 మంది విద్యార్థినులు రూ.4.25 లక్షల వార్షిక వేతనంతో ఎంపిక కావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అశోకా కాలేజీ సీఈవో డా.హరీష్ కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ డీన్స్ జయకర్ జాన్సన్, విజ య్ అమల్ క్రిస్టి, విభాగాధిపతులు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కాలం చెల్లిన మందులు విక్రయిస్తే చర్యలు

కోడుమూరు, మార్చి 23: రైతులకు కాలం చెల్లిన ఎరువులు, మందులు, విత్త నాలు విక్రయిస్తే చర్యలు తీసుకొంటామని మండల వ్యవసాయ అధికారి రవిప్ర కాశ్ అన్నారు. స్థానిక ఉరుకుంద ట్రేడర్స్‌లోని రసాయనిక ఎరువులను ఆయన తనిఖీ చేశారు. ఎరువులకు సంబంధించిన ప్రమాణాలను సేకరించి పరీక్షల నిమిత్తగం తాడేపల్లిగూడెంకు పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పండ్లతోటల పరిశీలన

సి.బెళగల్, మార్చి 23: మండలంలోని ఇనగండ్ల, మారందొడ్డి, బ్రాహ్మణదొడ్డి, పోలకల్లు గ్రామాలలో రైతులు సాగు చేసిన పండ్లతోటలను శనివారం కోడుమూరు ఉద్యానవనశాఖ అధికారి మధుసూదన్‌గౌడు పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయ అసిస్టెంట్లు చెంచురాజు, నాగన్న, రాజశేఖర్, రైతులు ఉన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు రాష్ట్ర జట్టు

కర్నూలు(స్పోర్ట్స్), మార్చి 23: మధ్యప్రదేశ్‌లో విభూషలో ఈనెల 24వ తేదీ నుంచి 29 వరకు జరిగే జాతీయ స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టును ఏపీ హ్యాండ్‌బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి సి.శ్రీనివాసులు ప్రకటించారు. ఇదివరకు పశ్చిమ గోదావరి జిల్లా నారాయణపురంలో జరిగిన 45వ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.

నేడు మన సీమ కథలు పుస్తకావిష్కరణ

కర్నూలు(కల్చరల్), మార్చి 23: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణ స్వామి రాసిన 'మన సీమకథలు' పుస్తక ఆవిష్కరణ సభ ఆదివారం ఉదయం 10 గంటలకు నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు అరసం జిల్లా అధ్యక్షుడు కల్లం ప్రహ్లాద తెలిపారు. ఈ కార్యక్రమం ప్రముఖ కథా రచయిత డాక్టర్ ఎం. హరికిషన్ అధ్యక్షతన ఉంటుందని, విశిష్ట అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి వెంకన్న హాజరవుతారని తెలిపారు. ఈ పుస్తకాన్ని కానాపురం కృష్ణా రెడ్డి ఆవిష్కరిస్తారని, ప్రముఖ కథా రచయితలు పాణి, మారుతి పౌరోహితం సమీక్షిస్తారని తెలిపారు. ఆత్మీయ అతిథులుగా అరసం జిల్లా అధ్యక్షుడు కల్లం ప్రహ్లాద, ప్రముఖ కథా రచయిత జి.ఉమామహేశ్వర్ పాల్గొంటారని తెలిపారు.

ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

కర్నూలు(ఎడ్యుకేషన్), మార్చి 23: స్థానిక బీ.క్యాంపులోని సంఘం కార్యాలయంలో స్వాతంత్ర విప్లవకారులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఏ (ఐసా) రాష్ట్ర కార్యదర్శి ఎ.నాగ రాజు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షుడు పెద్దయ్య, నాయకులు హర్ష, సాయి, సందీప్ పాల్గొన్నారు.

● పీడీఎస్‌యూ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి రాజేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు రాజు, చిన్న, రంగస్వామి, నితిన్, మురళి, అశోక్, విజయ్, అంజనేయులు పాల్గొన్నారు.

కర్నూలు(న్యూసిటీ): భారతదేశ యువకెరటాలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు అని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్, సీఐటీయూ సంఘాల నాయకులు అన్నారు. శనివారం నగరంలోని పలు ప్రాంతాలలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు, ఉపాధ్యక్షుడు డి.గౌస్‌దేశాయ్, ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కే.జగన్నాథం, కే.కుమార్, ఎస్.లక్ష్మన్న పాల్గొన్నారు.

● భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు వర్ధంతిని పురస్కరించుని ఏఐటీయూసీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జి.చంద్ర శేఖర్, వెంకటేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

● రామచంద్రనగర్‌లో సీఆర్ భవన్‌లో భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పురస్కరించుని చిత్రపటాలకు ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు కే.జగన్నాథం పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● నగరంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జడ్పీలోని గాంధీ విగ్రహం ముందు నాయకులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు రాముడు, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జగన్నాథం, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్ పాల్గొన్నారు.

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరులో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న పూల మాలలు వేసి నివాళి అర్పించారు. మాసూం బాషా, జగ న్నాథం, మధుసూదన్ పాల్గొన్నారు

కోడుమూరు: స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు వీరన్న, లక్ష్మన్న, రాజు, ముని స్వామి పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు, చనుగొండ్ల గ్రామాల్లోని సీఐటీయూ కార్యాలయాల్లో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జే మోహన్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు గుంటప్ప, నాయకులు ప్రభావతి, సుధాకర్, శాంతన్న, మాధవ కృష్ణయ్య, కోటయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఆదోని

ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

జింక పిల్ల అప్పగింత

మద్దికెర, మార్చి 23: మద్దికెర గ్రామానికి చెందిన రాముడు వ్యవసాయ పొలాల్లో దొరికిన జింక పిల్లను ఎస్ఐ రమేష్‌బాబుకు శనివారం అప్పగించారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా నల్లరేగడి పొలాలు ఉంటాయి. జింకలు ఎక్కువగా సంచరిస్తుంటాయి. వేసవి కాలం కావడంతో వ్యవసాయ పొలాల్లో నీరు లేక గ్రామ శివారులో నీరు తాగేందుకు వస్తుంటాయి. అలా వచ్చిన జింకను కుక్కలు తరుముతుండగా.. ఆ జింక పిల్లను కుక్కల బారి నుంచి కాపాడి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు జింకపిల్లను ఫారెస్టు అధికారులకు అప్పగించారు. ఎస్ఐ మాట్లాడుతూ వన్యప్రాణులను చంపడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.

ఓటు వజ్రాయుధం

వెల్దుర్తి, మార్చి, 23 : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ఓటు హక్కుతో ప్రజలు తమ భవిష్యత్తు రూపొందించుకోవచ్చని పత్తికొండ రిటర్నింగ్ అధికారి రామలక్ష్మీ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో నీ ఓటు..నీ భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ రామలక్ష్మీ మాట్లాడుతూ ఓటు హక్కు మీ భవిష్యత్తుకు పునాది లాంటిదన్నారు. మీకు నచ్చిన, మీరు మెచ్చిన నాయకుడినే ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ అనంత ఆచారి, ఎంపీడీఓ శివశంకరప్ప, ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించకపోతే కేసులు

ఆలూరు, మార్చి 23 : సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీల అభ్యర్థులు నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని ఆలూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాము నాయక్ తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అభ్యర్థులు మైక్, సౌండ్ సిస్టమ్, ప్రచార వాహనాలు తిప్పేందుకు అనుమతి పొందాలని సూచించారు. తహసీల్దార్ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్లు రజనీకాంత్ రెడ్డి, గుండాల నాయక్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

ఆస్పరి, మార్చి 23 : నగరూరు పొలిమేరలో మూసానపల్లి రోడ్డు వైపు కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సీఐ హనుమంతప్ప తెలిపారు. మూసానపల్లి గ్రామానికి చెందిన బోయ ధనుంజయ, బోయ శేఖర్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 13 బాక్సుల కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నామన్నారు. నిందితుల పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వెల్దుర్తి, మార్చి, 23 : వాహనాలు ఒకదాని వెనుక ఒకటి ఢీకొని వాహనాలు నుజ్జునుజ్జుకావడంతోపాటు వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. డోన్ నుంచి కర్నూలుకు వెళుతున్న బొలెరో వాహనం మదార్‌పురం గ్రామం జాతీయరహదారిలో పంక్చర్ కావడంతో నెమ్మదిగా వెళుతున్న బొలెరోను ఐచర్ వాహనం ఢీ కొట్టింది. ఐచర్ వాహనం వెనుకవస్తున్న కారు ఐచర్‌ను ఢీకొనడంతో నుజ్జునుజ్జు అయింది. ఈ ప్రమాదంలో ఐచర్ వాహనం డ్రైవర్ శివకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఆటో, బైక్ ఢీ- ఇద్దరికి గాయాలు

ఎమ్మిగనూరుటౌన్, మార్చి 23: పట్టణంలోని ఎస్ఎంటీ కాలనీ బస్‌స్టాప్ దగ్గర శనివారం తెల్లవారు జామున ఆటో,మోటార్ బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ట్రాఫిక్ పోలీసుల వివరాల మేరకు.. గోనేగండ్లకు చెందిన శివ వగరూరులో ఉన్న తన అక్కను చూసి గోనేగండ్లకు బైక్‌పై వస్తుండగా ఎస్ఎంటీ కాలనీ బస్‌స్టాప్ దగ్గర వీవర్స్ కాలనీరోడ్డులో నుంచి వస్తున్న ఆటోలు ఢీకొన్నాయి. బైక్‌పై ఉన్న శివ తలకు తీవ్రగాయలు కాగా, ఆటోలో ఉన్న సావిత్రమ్మకు ఎడమకాలుకు తీవ్ర గాయమైంది. ఇద్దరినీ స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సావిత్రమ్మను మెరుగైన చికిత్సకోసం కర్నూలుకు తరలించారు.

అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు అక్రమం

ఎమ్మిగనూరు , మార్చి 23: ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్ ఈడీ అరెస్టు చేయటం అక్రమమని ఎమ్మిగనూరు, ఆదోని ఆప్ పార్టీ ఇన్‌చార్జిలు కాశీం నాయుడు, గోపీనాథ్‌లు అన్నారు. శనివారం వారు ఆప్ కార్యాలయంలో మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్న సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక కేంద్రం కక్షసాధిస్తోందని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్టును తీవ్రంగ ఖండిస్తున్నామని, ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అదిల్ ఖాన్, షాషా, వాల్మీకి శ్రీనులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌ను దొంగలించిన దుండగులు

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 23: కలుగొట్ల గ్రామ పొలాల్లో గుర్తు తెలియని దుండగులు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పగులగొట్టి అందులోని కాపర్‌ను దొంగలించిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. రైతు వెంకటేశ్వరరావు వివరాల మేరకు.. దుండగులు ట్రాన్స్‌ఫార్మన్‌ను పగులగొట్టి అందులోని కాపర్‌ను దొంగలించారన్నారు. గ్రామ పొలాల్లో ఇప్పటి వరకు వరుసగా మూడు దొంగతనాలు చోటు చేసుకున్నాయన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు తెలిపితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటపై రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

ఆదోని టౌన్, మార్చి 23 : భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా వామపక్ష పార్టీల విద్యార్థి, యువజన సంఘాల నాయకులు శనివారం ఘన నివాళి అర్పించారు. ఆదోనిలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలామాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి భగత్‌సింగ్ చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ యువతరం ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని నాయకులు సూచించారు. నాయకులు హుసేని, మారెన్న, లక్ష్మన్న, ఏఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంగన్న, ఎంకప్ప, బాషా, జాన్, సుభాష్, పీఓడబ్ల్యూ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సుజ్ఞానమ్మ, కళావతి పాల్గొన్నారు.

ఆదోని (అగ్రికల్చర్): భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల స్ఫూర్తితో యువత ముందుకు రావాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు గౌస్, దినేష్, రాజు, శ్రీనివాస్, గణేష్, నాగరాజు, సూర్య, రంజాన్ పాల్గొన్నారు.

కొవ్వొత్తు ప్రదర్శన

దేవనకొండ: భగత్‌సింగ్ 93 వర్ధంతి సందర్భంగా సీపీఐ ,సీపీఎం నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పటానికి పూలమాల వేసి ఆయన త్యాగనిరతిని కొనియాడారు. సీపీఐ నాయకులు తిమ్మయ్య ,మద్దిలేటిశెట్టి ,నర్సారావు ,సీపీఎం నాయకులు వీరశేకర్ తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండలో కాగడాల ప్రదర్శన

పత్తికొండ టౌన్: దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన విప్లవ యువ కిషోరం సర్దార్ భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్అండ్‌బీ గెస్టు హౌస్ నుంచి నాయకులు భగత్‌సింగ్ చిత్రపటాన్ని చేతబూని ఇన్‌కిలాబ్ జిందాబాద్, భగత్‌సింగ్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహేబ్, ఏఐవైఎఫ్ నాయకులు కారుమంచి, పెద్దయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆల్తాఫ్, నజీర్ పాల్గొన్నారు.



భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 23: స్థానిక సీపీఐ కార్యాలయం ఎదుట భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. అలాగే సీపీఎం కార్యాలయంలో విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురుదేవ్, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి నాయకులు రాజు, ప్రసాద్, యేసేపుల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. పట్టణంలోని సోగనూరు రోడ్డులోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో పీడీఎస్‌యు, రైతు కూలీ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్ వర్ధంతి నిర్వహించారు. ఆయా పార్టీల నాయకులు తిమ్మగురుడు, విజయేంద్ర, రాజీవ్,నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ, జబ్బార్, సుంకన్న, రాముడు, లక్ష్మీనరసయ్య, విజయ్, రాజు, కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

పెద్దకడుబూరు: సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఏఐవైఎఫ్ నాయకులు జాఫర్, పటేల్, మహమ్మద్ హుసేన్, దస్తగిరి పాల్గొన్నారు.

మంత్రాలయం గడ్డపై టీడీపీ జెండా ఎగురవేస్తాం

● పార్టీ మారే ఆలోచన లేదు.. పుకార్లను నమ్మొద్దు

● నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి

మంత్రాలయం, మార్చి 23: నియోజకవర్గంలో టీడీపీ అఖండ విజయం సాధించి మంత్రాలయం గడ్డపై టీడీపీ జెండా ఎగురవేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేశ్ స్వామి అధ్యక్షతన మాలపల్లి, చౌలహళ్లి, సుంకేశ్వరి, పరమాన్‌దొడ్డి, పెద్దకడుబూరు మండలంలోని గవిగట్టు, కల్లుకుంట గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులతో తిక్కారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కొంతమంది పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారంటూ పుకార్లు సృష్టిస్తున్నారని, పార్టీ మారే ప్రసక్తే లేదని, వదంతులు నమ్మవద్దని ఆయన సూచించారు. టీడీపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి వైసీపీని ఇంటికి సాగనంపాలని కోరారు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు సుదీర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి బూదూరు మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.



పెద్దకడుబూరు, మంత్రాలయం నాయకులతో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

వైసీపీ ప్రచారంలో వలంటీర్ జోరు



ముద్దటమాగిలో వైసీపీ ప్రచారంలో వలంటీర్ లక్ష్మణ్

హొళగుంద, మార్చి 23 : వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఓ వలంటీర్ హుషారుగా పాల్గొని అందరినీ ఆశ్చర్య పరిచాడు. శనివారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూసినేని విరుపాక్షి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుళువాయి, మూగమానుగుంది, ముద్దటమాగి గ్రామాల్లో వలంటీర్ లక్ష్మణ్ బాణసంచా కాలుస్తూ.. సంబరాలు జరుపుకుంటూ వైసీపీపై తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ విషయం పై ఎంపీడీవో ఆజాద్‌ను వివరణ కోరగా.. వలంటీర్‌లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదని, ఒకవేళ పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని అన్నారు. వలంటీర్ పై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పార్టీలు ఎన్నికల నిబంధనలు పాటించాలి

● ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు

ఎమ్మిగనూరు రూరల్, మార్చి 23: ఎన్నికల నిబంధనలు అన్ని రాజకీయ పార్టీలు పాటించాలని ఆర్వో చిరంజీవి తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషారెడ్డితో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ ఉద్యోగులతో పాటు వలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు తొమ్మిది మంది వలంటీర్లను, ఒక సొసైటి ఉద్యోగిని విధుల నుంచి తొలగించామన్నారు. మొత్తం 272 పోలింగ్ కేంద్రాల్లో 8 కేంద్రాలను మరొకచోటికి మార్చేందుకుగాను, 18 కేంద్రాల పేర్లను మార్చేందుకు ప్రతిపాదనలు పంపామని పేర్కొన్నారు. ఎక్కడైనా పార్టీల జెండాలు, పార్టీల నాయకులు ఫ్లెక్సీలు, కరపత్రాలు అతికించి ఉంటే వాటిని తొలగించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్ 08512-297300కు ఫోన్ చేసిగాని, సీ విజిల్ ద్వారా కూడా చెప్పవచ్చని తెలిపారు. కన్వెన్షన్ హాల్‌లో శిక్షణా తరగతులు ఉంటాయన్నారు.



మాట్లాడుతున్న ఆర్వో చిరంజీవి

కోసిగిలో కోడ్ ఉల్లంఘన

కోసిగి, మార్చి 23: కొన్ని సచివాలయాల్లో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. కోసిగి సచివాలయం-2లో మా నమ్మకం నువ్వే జగనన్నా సంక్షేమ పథకాల జగన్ బొమ్మలతో కూడిన పోస్టర్లు అలాగే దర్శనమిస్తున్నాయి. సీఎం జగన్ సంక్షేమ పథకాల బోర్డును ఏఎన్ఎం, ఆరోగ్యమిత్ర గదిలో అలాగే ఏర్పాటు చేయడంతో విమర్శలు వినిపిస్తున్నాయి. మండల స్థాయి ఎన్నికల అధికారుల పర్యవేక్షణా లోపం వల్ల యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన జరుగుతోందని రాజకీయ పార్టీల నాయకులు విమర్శిస్తున్నారు. ఎన్నికల అధికారులు సచివాలయంలో ఉన్న సీఎం జగన్ సంక్షేమ పథకాల బోర్డుపై కనిపించకుండా స్టికర్ వేయించి సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షపార్టీలు కోరుతున్నారు.



సచివాలయంలో మానమ్మకం నువ్వే జగనన్నా పథకాల బోర్డు

PUBLIC NOTICE

UNDER the instructions of my client M/s Shriram Finance Limited, Chennai, Branch at Yemmiganur, I issue the following notice to general Public, My client intends to grant loan to **P. Prakash Jain son of late Pithalal, D No. 10/349, Near SNS Temple, Yemmiganur town & Mandal of Kurnool District.** By keeping the below mentioned property of her as security by way of Registered Mortgage. As such if anyone has any claims, charges, Mortgages, Sale agreements, court attachments, court disputes etc, shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House Property situated within the registration district of Kurnool sub registration district of Yemmiganur, within the Municipality limits of Yemmiganur with the following particulars; Sy.No.**322 pyki, Door number's; D/210, D/207 (Old), 10/190, 10/191, 10/192 (New), 10/349, 10/350, 10/351 (Present)** Total Extent : **127 Square Yards** **Measurements :** on East-West Side : 12 feet, on North - South Side : 66 feet, Total Extent of : **88** square yards. **Boundaries : East :** Oni Rastha and D No.10/356, **West :** Oni Rastha, **North:** T.V. Lakshmanna house, **South:** Road.

M.JAGADISWAR GOUD, Advocate, YEMMIGANUR. Cell: 94403 46080.

సేవ్ జర్నలిజం.. సేవ్ డెమోక్రసి

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు జరిగాయి. సేవ్ 'జర్నలిజం.. సేవ్ డెమోక్రసి' అంటూ ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

మంత్రాలయం, మార్చి 23: జర్నలిస్టులు సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందుపరచి రక్షణ చట్టం తేవాలని ఏపీయూడబ్ల్యూజే తాలుకా అధ్యక్షుడు జయరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు చాంద్‌బాషా, ప్రధాన కార్యదర్శి హుశేని అన్నారు. జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినాన్ని పురస్కరించుకుని ఏపీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు జరిగాయి. మంత్రాలయంలో రాఘవేంద్ర సర్కిల్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాలుకా కోశాధికారి సాబువలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్యనారాయణాచార్ తదితరుల పాల్గొన్నారు.

పత్తికొండ టౌన్ : స్థానిక నాలుగు స్థంభాల కూడలిలో సర్దార్ భగత్‌సింగ్ చిత్రపటానికి ఏపీయుడబ్లూజే ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్లూజే గౌరవాధ్యక్షుడు ఎం.రంగన్న, నియోజకవర్గ అధ్యక్షుడు సాలురంగడు మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ సలహాదారులు నాగరాజు, సహాయ కార్యదర్శి హనుమంతు, కోశాధికారి మంజునాథ్ పాల్గొన్నారు. అలాగే పత్తికొండ పట్టణంలో యూనియన్ ఆధ్వర్యంలో టోపీలను పంపిణీ చేశారు.

ఎమ్మిగనూరు: ఏపీయూడబ్ల్యూజే తాలుకా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసనాయుడు, చిన్నాకుల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు జి.బి పరమేశ్వర, జిల్లా నాయకులు నూర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు రాజకీయ పార్టీల నాయకులకు వినతిపత్రాన్ని అందజేశారు. వైసీపీ అభ్యర్థి బుట్టా రేణుక ను కలిసి వినతిపత్రం అందజేశారు. తాలుకా నాయకులు ఉస్మాన్, బాబురాజు, యల్లయ్య, రవి, ఈరప్ప, సిరాలదొడ్డి రవి, బాలాజి పాల్గొన్నారు.

ఆలూరు : ఏపీయూడబ్ల్యూజే తాలుకా అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబెద్కర్ కూడలిలో సేవ్ జర్నలిజం... సేవ్ డెమోక్రసి..అంటూ ప్లకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తాలుకా కార్యదర్శి చంద్రబాబు, నాయకులు గోపాల్, నాగ్, అంజి పాల్గొన్నారు.



మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్‌లో జర్నలిస్టుల నిరసన

'క్షయవ్యాధి ప్రాణాంతకం కాదు'

ఆదోని టౌన్, మార్చి 23 : క్షయవ్యాధిని సకాలంలో గుర్తిస్తే, వ్యాధి పూర్తిగా నయం కావడానికి అవకాశం ఉందని డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి అన్నారు. ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జీఎన్ఎం నర్సింగ్ కళాశాలలో క్షయవ్యాధి క్రిమితో పాటు నిర్మూలనను కనుగొన్న రాబర్ట్ కాచ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. డాక్టర్ రవిరెడ్డి, డీసీహెచ్ డా. బాలమురళి కృష్ణ, సిబ్బంది బాబురాజు, సుబ్బమ్మ బాయి పాల్గొన్నారు.

అధికారులకు ఉత్తర్వులు జారీ

నందవరం, మార్చి 23: నాగలదిన్నె గ్రామంలో సర్వే నెంబరు 94లో 0.22 సెంట్లలో శ్మశాన భూమిలో అక్రమార్కులు నిర్మిస్తున్న నిర్మాణాలు తొలగించాలంటూ అధికారులకు శనివారం హైకోర్టు నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. శ్మశాన వాటికను ఆక్రమించుకున్నారని స్థానికులు కేజీ రమేష్ లోకాయుక్తను, హైకోర్టును ఆశ్రయించారు. అయితే అప్పటి అధికారులు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి వాటిని తొలగించేందుకు ముందుకు రాలేదు. లోకాయుక్త ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, పోలీసులు కేవలం రేకుల షెడ్లను మాత్రం తొలగించారు. ఆంధ్రజ్యోతిలో 'మరు భూమిని వదలరా' అన్న వార్తకు స్పందించిన అధికారులు మొత్తం కూలగొట్టాలని వెళ్లారు. అప్పట్లో అధికారులు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు రేకుల షెడ్లు మాత్రం తొలగించి చేతులు దులుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో అక్రమార్కులు శ్మశాన వాటికను కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. నాగలదిన్నె గ్రామస్థుడు ఆదిరాజు కబ్జా చేసిన శ్మశాన వాటికను కాపాడాలని సంబంధిత అధికారులకు నోటీసులు వచ్చాయి. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ ఓబులేసు మాట్లాడుతూ హైకోర్టు నుంచి ప్రభుత్వ భూమి శ్మశాన వాటికను కాపాడాలని నోటీసులు వచ్చాయని, హైకోర్టు ఉత్తర్వులను పాటించి శ్మశాన వాటికను కాపాడుతామని తెలిపారు.

రాఘవేంద్రుని సన్నిధిలో ఏపీఎస్ఐడీసీ రాష్ట్ర చైర్‌పర్సన్

మంత్రాలయం, మార్చి 23: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఏపీఎస్ఐడీసీ రాష్ట్ర చైర్‌పర్సన్ గిరిజ హర్షవర్ధన్ రెడ్డి శనివారం రాత్రి మంత్రాలయంకు వచ్చారు. ఈమెకు అలయ మహా ముఖద్వారం వద్ద శ్రీ మఠం జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, బిందు మాధవ్ ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనంను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మఠం పండితులు రాఘవేంద్ర స్వామి మెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు

మంత్రాలయంలో కేంద్ర బలగాల కవాతు

మంత్రాలయం, మార్చి 23: రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కేంద్ర బలగాలతో మంత్రాలయం, మాధవరం, బూదూరు గ్రామాల్లో పోలీసులు కవాత్తు నిర్వహించారు. శనివారం డీఎస్పీ సీతారామయ్య, సీఐ ఎరిషావలి ఆదేశాల మేరకు మంత్రాలయం, మాధవరం ఎస్ఐలు గోపినాథ్, క్రిష్ణమూర్తిల ఆధ్వర్యంలో మంత్రాలయం రాఘవేంద్ర సర్కిల్, రామచంద్రనగర్, రాఘవేంద్రపురం, ప్రధాన రహదారులతో పోలీసు కవాత్తు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ఆనందరెడ్డి, బందెనవాజ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ మినహాయింపు పొందండి

ఎమ్మిగనూరుటౌన్, మార్చి 23: ఆస్తి,ఇంటి,ఖాళీస్థలాలకు సంబంధించి బకాయి ఉన్న పన్నులను ఏకమొత్తంలో చెల్లించి వడ్డీ మినహాయింపు పొందాలని మున్సిపల్ కమిషనర్ శనివారం ఓ ప్రకటనలో తెలపారు. 2023-24ఆర్థిక సంవత్సరం వరకు బకాయి ఉన్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం సెలవు రోజుల్లో ఆదివారం, హోలీ రోజు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పన్నులు చెల్లించేందుకు ప్రత్యేక క్యాష్ కౌంటర్లు ఏర్పాటు చేశారు.

మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

గోనెగండ్ల, మార్చి 23: ఏపీ మోడల్ జూనియర్ ఇంటర్ కళాశాలలో మొదటి సంవత్సరం అడ్మిషన్ 2024-25 విద్యాసంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సిపాల్ షాహినా పర్వీన్ తెలిపారు. మండలాల్లోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి మే నెల 22 వరకు దరఖాస్తు రుసుము చెల్లించాలని తెలిపారు. రుసుము చెల్లించిన అనంతరం విద్యార్థికి కేటాయించిన జనరల్ నెంబర్ ఆధారంగా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్కులు మెరిట్ రిజర్వేషన్ రూల్స్ ప్రకారం ప్రవేశం కల్పిస్తారని పెర్కొన్నారు. ఎంపీసీ, బైపీసీ, ఏఈసీ, సీఈసీ కోర్సులలో ప్రవేశం కల్పించడంతో పాటు ఆంగ్లమాధ్యమంలో ఉచితంగా విద్యబోధన అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ఆస్పరి, మార్చి 23 : మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామం దగ్గర శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్నహోతూరు గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై తమ గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి అడ్డుగా రావడంతో అదుపు చేయలేక ద్విచక్ర వాహనం ఆ వ్యక్తిని ఢీకొంది. మతిస్థిమితం లేని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, ఈ ప్రమాదంలో మహేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

దొంగ అరెస్టు

● రూ.2.50 లక్షల విలువగల బంగారు రికవరీ

తుగ్గలి, మార్చి 23: మండలంలో ఇళ్లలో చొరబడి బంగారు దొంగతనం చేసిన నిందితుడు బోయ అగ్రహారం రంగస్వామిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అతని నుంచి రూ.2.50 లక్షల విలువగల 41 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని నిందితున్ని రిమాండ్‌కు పంపారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తుంటే.. వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు.

రూ.1.50 కోట్ల సభా భవనం

● సుధా నారాయణమూర్తిని సన్మానించిన పీఠాధిపతి

మంత్రాలయం, మార్చి 23: రాఘవేంద్రస్వామి మఠం పూర్వపు పీఠాధిపతులైన ధీరేంద్రతీర్థుల ఆరాధనలో భాగంగా ఇన్ఫోసిస్ అధినేత్రి సుధా నారాయణమూర్తి సొంతంగా రూ.1.50 కోట్లతో నిర్మించిన భవనేంద్ర సభా భవనాన్ని విరాళంగా ఇచ్చారు. శనివారం హావేరీ జిల్లా హొసరుత్తిలో వెలసిన ధీరేంద్రతీర్థ సన్నిధానంలో సుధానారాయణమూర్తి సొంత డబ్బుతో ఈ భవనాన్ని నిర్మించారు. రూ.1.50 కోట్లతో నిర్మించి విరాళం ఇచ్చిన సుధానారాయణమూర్తి పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు రాఘవేంద్రస్వామి మెమెంటో, ఫలపుష్ప మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా భవనం నిర్మాణం అద్భుతంగా ఉందని, భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని కొనియాడారు.

అన్నదానానికి రూ.10 లక్షలు విరాళం: బెంగుళూరుకు చెందిన జలజాక్షి కుటుంబ సభ్యులు మఠం అన్నదానానికి రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు మేనేజర్లు ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషిలు తెలిపారు. శనివారం కుటుంబ సమేతంగా రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని చెక్కును విరాళం ఇచ్చినట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

శేష వాహనంపై రంగనాథ స్వామి దర్శనం

మద్దికెర, మార్చి 23: పెరవలి గ్రామంలో ప్రసిద్ధి చెందిన రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రంగనాథుడు శేషవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. శనివారం మూలవిరాట్ రంగనాథస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత రంగనాథస్వామి ఉత్సవమూర్తులను పల్లకీలో అధిష్ఠించి ఊరేగింపు చేశారు. సాయంత్రం సింహవాహనంపై అదిష్ఠించి భక్తులకు దర్శనం కల్పించారు. దాతలు పులికొండయ్య, రంగప్ప కుమారులు గాతాల రంగన్న, కుటుంబ సభ్యులతో పాటు దేవాలయ చైర్మన్ ఈడిగ దస్తగిరిగౌడు, ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

ఉచితంగా ఎంసెట్ కోచింగ్

మద్దికెర, మార్చి 23: ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు ప్రిపేర్ అయ్యే ఎంపీసీ విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వడమే కాకుండా ఫ్రీ మెటీరియల్ కూడా అందించనున్నట్లు ఆపద్బంధవా సేవా సమితి అధ్యక్షుడు చొక్కా సునీల్ కుమార్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి గుంతకల్లులోని సాయి మహిళా డిగ్రీ కళాశాలలో ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఉంటుందని, దరఖాస్తు కోసం 9100024459 నెంబరును సంప్రదించాలని సూచించారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి

మద్దికెర, మార్చి 23: మండలంలోని వ్యవసాయ కూలీలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో నర్సిరెడ్డి కోరారు. శనివారం ఉపాధి పనులను పరిశీలించారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంటలోపు పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ నుంచి వంద శాతం ఉపాధి పనులు కల్పిస్తామన్నారు. ఉపాధి పనుల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి స్థలం చూపించాలి

మద్దికెర, మార్చి 23: స్థానిక సాయినగర్ కాలనీలో అద్దె భవనంలో నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రానికి నిధులు మంజూరయ్యాయని, స్థలం చూపించాలని అంగన్‌వాడీ నిర్వాహకులు కోరారు. శనివారం తహసీల్దార్ రజాక్‌వలికి వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీ పక్కా భవనానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, పక్కా భవనం కోసం స్థలం చూపించాలని కోరారు. అద్దె భవనంలో ఇబ్బందులకు గురవుతున్నామనీ అన్నారు. మీరు స్థలం చూపించిన వెంటనే పనులు మొదలు పెడుతామని తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ స్థల పరిశీలన కోసం చర్యలు తీసుకుంటామన్నారు.

సెలవు రోజుల్లోనూ పన్నులు చెల్లించవచ్చు

ఆదోని టౌన్, మార్చి 23 : వడ్డీ మాఫీ ఈనెల 31వ తేదీతో ముగిసిపోతుండటంతో సెలవు రోజుల్లో కూడా ఆస్తి, నీటి పన్నులు చెల్లించేలా మునిసిపల్ కార్యాలయంలో చెల్లింపు కౌంటర్ తెరిచే ఉంటుందని మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి శనివారం తెలిపారు. పట్టణానికి చెందిన ఆస్తిపన్ను బకాయిదారులు వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 24, 25 తేదీలు రెండు రోజులు పాటు కార్యాలయానికి సెలవులు ఉన్నా ప్రజలు పన్నులను చెల్లించేలా కౌంటర్ తెరిచే ఉంటుందని అన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు

తుగ్గలి, మార్చి 23: రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలై.. ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అల్లర్లకు పాల్పడితే.. చర్యలు తప్పవని జొన్నగిరి ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని కడమకుంట్ల, శభాష్‌పురం, తదితర గ్రామాల్లో కేంద్ర బలగాలు, పోలీసులు మేళతాళాలతో కవాత్తు నిర్వహించి ప్రజలకు ఎన్నికల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రంగస్వామి, నాయక్, మదన్, తదితరులు పాల్గొన్నారు.